Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక




రాజధాని అంశంలో జగన్ ఆటలకు చెక్ పడింది: ఎమ్మెల్యే సోమిరెడ్డి..

**విలేఖరులు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 244, పేజిలు : 08, వెల రూ. 4 రూ/ గురువారం 02- 04 - 2026

## నాటో నుంచి వైదొలుగుతాం



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా తప్పుకోవడాన్ని తాను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన హింట్ ఇచ్చారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా మిగతా 2లో

## 35 దేశాలతో "హార్ముజ్" సమావేశం..



గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాటో దేశాలు అమెరికాకు సహకరించకపోయినా, గల్ఫ్ లోని మిగతా 2లో

## 'రాబోయే నెలలు మాములుగా ఉండవు'



పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది.

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే నెలలు సులభంగా ఉండవని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి మిగతా 2లో

### అమరావతి ఒక్కటే ఉందా..

## పోలవరం ఏమైంది



- రాష్ట్రంలో అమరావతి ఒక్కటే ఉందా అని, పోలవరం ఏమైందని వైసీపీ నేత మల్లాది విష్ణు ప్రశ్నించారు.
- అమరావతి చట్టబద్ధత బిల్లు లోక్‌సభ లో ఆమోదం పొందిన వేళ ఆయన స్పందించారు.
- ఏపీ రాజధాని అమరావతికి తాము వ్యతిరేకమని ప్రచారం చేస్తున్నారని మల్లాది విష్ణు మండిపడ్డారు

రాష్ట్రంలో అమరావతి ఒక్కటే ఉందా అని, పోలవరం ఏమైందని వైసీపీ నేత మల్లాది విష్ణు ప్రశ్నించారు.అమరావతి చట్టబద్ధత బిల్లు లోక్‌సభ లో ఆమోదం పొందిన వేళ ఆయన మిగతా 2లో

### బాధ్యతగా తీసుకున్నాం..

# వెలుగులు నింపాం

- హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది
- ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.
- ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు
- ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు.
- "గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది.
- అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని అన్నారు.
- రాజధానిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు
- ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**ఇక ఇంచు కూడా కదిలించలేరు**

**ఒకే ఒక రాజధాని... అమరావతికి ఇక తిరుగులేదు**

**హిట్ అండ్ రన్ కంటే దారుణం**

**స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి**




ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ, "గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని అన్నారు. రాజధానిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు. మిగతా 2లో

### మేం రాజకీయాలు చేయడం లేదు...

## మేం కోరేది ఒక్కటే



- ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలని, ఇది రాష్ట్రానికే గర్వకారణం కావాలని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.
- అమరావతి అనేది కేవలం రాజధాని కాదని, అదొక విశ్వాసం, త్యాగం, సామాజిక ఒప్పందం అని ఆమె అభివర్ణించారు.
- అమరావతి అంశం ఒక వివాదం కాదని, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఇదొక పరీక్ష అని పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలని, ఇది రాష్ట్రానికే గర్వకారణం కావాలని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అమరావతి అనేది కేవలం మిగతా 2లో

### నూతన ప్రతిపాదనలు

## - రూ. 915 కోట్ల అంచనాలు

**పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు కృషి**

- సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం:
- పెండింగ్ లో ఉన్న కీలక పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టుల ఆమోదానికి విజ్ఞప్తి.. రూ. 900 కోట్లకు పైగా విలువైన 9 కొత్త ప్రతిపాదనలపై డీపీఆర్ ల సమర్పణ
- ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద ఆధ్యాత్మిక, ఐకానిక్ కేంద్రాల అభివృద్ధికి మంత్రి దుర్గేష్ కసరత్తు



కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం వేళ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు మిగతా 2లో

### జై ఆంధ్రప్రదేశ్..

### జయహో అమరావతి



'ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని

ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై లోకసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ బిల్లును గురువారం రాజ్యసభకు ముందుకు వెళ్లనుంది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై లోకసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లును గురువారం రాజ్యసభకు మిగతా 2లో

### ఆయనకు ఒక్క తెలుగు ఎంపీ అయినా

## మద్దతివ్వకపోవడం ఈ గడ్డ చేసుకున్న దౌర్భాగ్యం

**"మన ఎంపీలకు స్వలాభం మిన్న, రాష్ట్ర ప్రయోజనాలు సున్నా.**

- ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు.



ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను మిగతా 2లో

### అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం.. ఇది చారిత్రాత్మక ఘట్టం



- ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని నిర్ధారిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.
- ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రాత్మక, కీలకమైన ఘట్టమని అభివర్ణించారు.
- ఈ చరిత్రాత్మక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిగతా 2లో

### అమరావతి పేరుతో దోపిడీకి

# చంద్రబాబు ప్లాన్

- ఏపీ రాజధాని అమరావతి విషయంలో తాము వ్యతిరేకం కాదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.
- అమరావతి పేరిట దోపిడీ చేయడానికి చంద్రబాబు ఎత్తుగడలు వేశారని ఆరోపించారు
- రాజధాని అమరావతి నిర్మాణానికి లక్ష ఎకరాలు సేకరిస్తున్నారని, నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు అవసరముంటుందని ఇది ఆచరణలో సాధ్యం కాని పని అని విమర్శించారు.
- అంత ఖర్చును రాష్ట్రం భరించగలదా ఆలోచించాలని, ఆ భారం ప్రజలపై పడవద్దనే అభ్యంతరం చేశామని పేర్కొన్నారు.
- రాజధాని విషయంలో సూచించిన ప్లాన్ బీ మావిగన్ ( మచిలీపట్నం, విజయవాడ, గుంటూర్) మధ్యన రాజధాని అనుకూలమని, అందుకు కావాలసిన నేషనల్ హైవే కూడా ఉందని ప్రభుత్వానికి సూచించామని తెలిపారు.

**ఏమిటీ 'మావిగన్' ప్లాన్?**

**అమరావతి.. అవినీతి రాజధాని**

**మూడు రాజధానుల నిర్ణయంలో స్వార్థం లేదు**

అమరావతి : ఏపీ రాజధాని అమరావతి విషయంలో తాము వ్యతిరేకం కాదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అమరావతి పేరిట దోపిడీ చేయడానికి చంద్రబాబు ఎత్తుగడలు వేశారని ఆరోపించారు. బుధవారం మిగతా 2లో



### చంద్రబాబు హీరో... జగన్ విలన్



- ఉచిత విద్యుత్ అమలుతో నేతన్నలకు ఆర్థిక మేలు
- ఏటా రూ.150 కోట్ల వ్యయం
- మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచితం
- రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్ర పతనాన్ని కోరుకుంటున్న జగన్

రాష్ట్రంలో వరుసగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు ప్రజల మనస్సుల్లో హీరోగా నిలిచారని, రాష్ట్ర పతనాన్ని మిగతా 2లో

## పెండెకల్ ఆర్ఎస్ లో లో పింఛన్ల పంపిణీ చేసిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, టిడిపి మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు.....



తుగ్గలి,ఏప్రిల్ 1( యువతరం న్యూస్): తుగ్గలి మండలం పెండెకల్లు ఆర్ఎస్ లో టిడిపి మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పత్తికొండ శాసన సభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారంవితంతువులకు,వృద్ధులకు వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటో తేదీని వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జాలవాడి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, పింఛన్ దారులు వృద్ధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పెండేకల్ ఆర్ఎస్ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ చంద్ర....



తుగ్గలి,ఏప్రిల్ 1( యువతరం న్యూస్): తుగ్గలి మండలం పెండేకల్ ఆర్ఎస్ లో టిడిపి నాయకులు డాక్టర్ చంద్ర, ఆధ్వర్యంలో పత్తికొండ శాసన సభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం వితంతువులకు,వృద్ధులకు వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటో తేదీని వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పింఛన్ దారులు వృద్ధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి గ్రామంలో వృద్ధాప్య పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ ఆర్. తిరుపాల్ నాయుడు.....



తుగ్గలి ఏప్రిల్ 1( యువతరం న్యూస్ ) : మండల పరిధిలోని రాంపల్లిగ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యాం కుమార్ ఆదేశాల మేరకు మండల టిడిపి మండల కన్వీనర్ ఆర్ తిరుపాల్ నాయుడు నేతృత్వంలో గ్రామ సచివాలయ సిబ్బందితో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పించన్ దారులు, వృద్ధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.సి కమిటీ నీ తక్షణమే నియమించాల్సిందే యూటీఎఫ్ జిల్లా సుబ్బారాయుడు



(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 1 యువతరం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆర్థిక అంశాల సాధన కొరకు యూటీఎఫ్ నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్ష కు డోన్ మండలం నుండి బయలుదేరడం జరిగింది.దీక్షా శిబిరంలో జిల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ...... ప్రభుత్వం ఏర్పడి దాదాపు 2 సంవత్సరాలు కావొస్తున్నా ఉద్యోగ,ఉపాధ్యాయ లకు సంబంధించిన ఆర్థిక అంశాలపైన ఒక్క అడుగు కూడా ముందుకు వేయక పోవడం దారుణమని అన్నారు.ముఖ్యంగా ఉన్న పి.ఆర్. సి కమిటీ నీ రద్దు చేసి ఇంతవరకు కొత్త కమిటీ నియమించకపోవడం అన్యాయమని,ఇర్ 29% ప్రకటించాలని,6 నెలలకు ఒకసారి ప్రకటించాల్సిన డిఏ లు ఇప్పటికే 4 పెండింగ్లో ఉన్నాయని వాటి గురించి కూడా ఆలోచించకపోవడం కేవలం ఒక్క డి ఏ నీ సీఎం స్థాయి లో చర్చలు జరిపి ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు.ఆర్థిక బకాయిలు దాదాపు రూ:30 వేలకోట్ల రూపాయల విడుదల చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా లో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే భవిష్యత్ లో అన్ని సంఘాలను కలుపుకుని గత ప్రభుత్వం హయాంలో చేసిన బి ఆర్ టి ఎస్ స్థాయి ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ డోన్ మండల నాయకులు సహాధ్యక్షులు రామాంజి నాయక్,శంషాద్ బేగం,సీనియర్ నాయకులు బొజ్జన్న,అంజనప్ప, జిల్లా సాంస్కృతిక విభాగం నాయకులు సంజీవరాయుడు,బాలరంగారెడ్డి,శ్రీనివాస రెడ్డి,కృష్ణ కుమార్,మాధవీలత,కిరణ్,తేజస్వరి,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లోని డిమెర్జర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి







(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 1యువతరం న్యూస్) : గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పటి ( ఏపీ తెలంగాణ) రెండు రాష్ట్రాలకు సంబంధించిన సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లోని డీమెర్జర్ సమస్యలకు సంబంధించి హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,మరియు తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,తెలంగాణ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎఫ్ఏసి) షేక్ యాస్మిన్ భాష ఐఏఎస్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో డీమెర్జర్ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు వారు జారీ చేశారు.అదేవిధంగా రెండు రాష్ట్రాల సంస్థల ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రావిడెంట్ ఫండ్ (ఈ డి ఎఫ్) గురించి వారు చర్చించడం జరిగింది.

## కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి -కార్మికులంతా ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ

అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ ఏప్రిల్ 01 యువతరం న్యూస్: పరవాడ లేబర్ కోడ్స్ అమలుకు నిరసనగా ఏప్రిల్ 1న 'బ్లాక్ డే'నిరసన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ ఫార్మాసిటీ, లంకెలపాలెం, పరవాడ లో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికవర్గానికి నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కనీస వేతనం 30 వేలు అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ సామాజిక ఆరోగ్య భద్రత కొరవడితే తీవ్ర నష్టం జరుగుతుందని కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా కార్మికులను మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 36 కోట్ల మంది కార్మిక వర్గం ఫిబ్రవరి 12న సమ్మె చేసినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలు చేయాలని నిర్ణయించటం దుర్మార్గమని గని శెట్టి అన్నారు. ఆదాని అంబానీ సేవలో తప్ప కార్మిక సంక్షేమం సామాజిక భద్రత ఏ మాత్రం పట్టించుకోకుండా లేబర్ కోడ్స్ అమలు చేయటం పై గని శెట్టి ఆగ్రహ వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, । కార్మిక వర్గానికి నష్టం కలిగించే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ మార్చింది. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా 2026 ఫిబ్రవరి12న 36 కోట్ల మంది కార్మికవర్గం సమ్మె చేశారు. కనీసం కార్మిక సంఘాలతో సంప్రదింపులు చేయాలన్న ప్రజాస్వామిక పద్ధతులు కూడా పాటించకుండా, కోట్లాది మంది కార్మికుల నిరసన గళాన్ని పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో 2026 ఏప్రిల్ 1 నుండి లేబర్ కోడ్స్ ను అమలుకు పూనుకోవడం దుర్మార్గం, అప్రజాస్వామికం అన్నారు. కార్మిక హక్కులను కాలరాసిన వారు చరిత్ర హీనులయ్యారు. ఆ ప్రభుత్వాలు అభాసు పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ ప్రభుత్వానికి కూడా ఆగతే పడుతుందని అన్నారు. కార్మిక వర్గానికి పోరాడటం తప్ప మరో మార్గంలేదు. "పోరాడితే పోయేది ఏమి । లేదు. బానిస సంకెళ్ళు తప్ప" అని కార్ల్ మార్ఖ్ మహాశయుడు ఏనాడో చెప్పారు. ఈ నాటి । పాలకవర్గాలు కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టడంలో భాగంగానే కేంద్రప్రభుత్వం ఏప్రిల్1 వ తేది నుండి లేబర్ కోడ్స్ అమలుచేస్తున్నది. దీనికి నిరసనగా లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని నినాదాలు చేశారు .కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు రమేష్ , రాంబాబు, వెంకట్రావు, అప్పారావు, శ్రీను, రమణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## అల్లురి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన ప్రజలకు తిరని కష్టాలు













జి.మాడుగుల ఏప్రిల్ 1యువతరం న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం గడుతురు పంచాయితీ లో బొడ్డు మామిడి, బొందుల పనుకు, జోడు మామిడి, నిట్ట మామిడి ఈ గ్రామాలలో రహదారి సౌకర్యం లేక, త్రాగునీరు సౌకర్యం అంతంత మాత్రమే, ఉండి ప్రతి వారపు సంతలో 12 కిలోమీటర్ల దూరంలో కాలినడకుతో నడిచి వాస్తమామిడి అనే గ్రామం నుంచి లంబసింగి అనే వారపు సంతకు వచ్చి నెలవారి సరుకులను తీసుకెళ్తూ ఉన్నామని ఈ నాలుగు గ్రామాల స్థానిక ప్రజలు తమ సమస్యను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా నెలవారి డిపో రైస్ తీసుకెళ్లాలన్న, గర్భిణి స్త్రీలకు గెమ్మలి హాస్పటల్ కు రావాలన్న మాకూ రోడ్డ లేకపోవడంతో ఇప్పటివరకు చాలామంది గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే డెలివరీ అవ్వడం జరుగుతుంది. ఇంట్లో పుట్టిన పిల్లలకు ఆధార్ కార్డులు తీపించడానికి తీసుకెళ్తుంటే డేటో బర్త్ సర్టిఫికెట్ అడుగుతున్నారు. లెట్టు డెటోబర్త్ సర్టిఫికెట్ చేయిదము అనుకొని సచివాలయంకు వేలెత్తి అధికారులు ఇదిగో చెస్తం అదిగో చెస్తాం అంటూ ఆఫిస్ చుట్టూ తిప్పుతు ఉన్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో పిఎం జన్మన్ హౌసింగ్ లు కూడా కట్టు కొలేకపోయము ఇలా అనేకమైన సమస్యలతో మా నాలుగు గ్రామాలు ఉన్నాయని స్థానిక గ్రామ ప్రజలు తమ ఆవేదనను తెలియజేశారు. ప్రతి నెల అంగన్వాడి మిడ్డిమీల్స్ తీసుకురావాలంటేనే బర్సింగి అనే గ్రామం లో వచ్చి పిల్లలకు వచ్చే పాలు గుడ్లు పప్పు తీసుకురావడం జరుగుతుంది. కనుక అధికారులు మా సమస్యలను గుర్తించి రహదారి సౌకర్యం వాస మామిడి గ్రామం నుంచి నీట్టమామిడి, బొందూల పలుకు, జోడు మామిడి, బొడ్డు మామిడి వరకు రహదారి నిర్మించి మా నాలుగు గ్రామాలు కూ మంచినీరు, సిసి రోడ్లు, మినీ అంగన్వాడి సెంటర్లు, ఏర్పాటుచేసి మమ్మల్ని ఆదుకోవాలని స్థానిక గ్రామస్తులు కోరారు.

## పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ ఫించన్

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 1 యువతరం న్యూస్ : పేదప్రజలకు కొండంత ఆర్థిక భరోసా, దైర్యం ఎన్టీఆర్ భరోసా ఫించన్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీమంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్ బోయవీధి, కృష్ణాకోలనీలో కొత్తగా మంజూరైన ఫించన్లను గంటా నూకరాజు బోయవీధి రామాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంత ఆర్థిక సంక్షోభం ఉన్నా అభివృద్ధి, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. పేద ప్రజల గుండెచప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఏడుపదుల వయసులో కూడా ఎక్కడా రాజీపడకుండా తనదైన శైలిలో భావితరాల యువత భవిష్యత్ కోసం ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే సంస్థలు ముందుకు వస్తున్నాయంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద ఆ సంస్థలకు ఉండే నమ్మకమని అన్నారు. మహిళలకు రక్షణ, యువతకు ఉపాధి, పేదలకు ఆర్థిక భరోసా, పిల్లలకు తల్లికి వందనంతో పాటు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారద్యంలో రాష్ట్రం పలు దశబ్దాల పాటు సుభిక్షంగా ఉండాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చరకల రమణ, కాసరపు నాగరాజు, కాసరపు పెద్ద ఎల్లాజీ, వాడమొదలు సత్యారావు, కాసరపు చిన్న ఎల్లాజీ, జలగడుగుల మురళి, వియ్యపు పోతురాజు, అప్పికొండ నూకరాజు, ఆవాల సూరిబాబు, అప్పికొండ నర్సింగరావు, వియ్యపు నాయుడు, రేగాని శంకర్, రేగాని శ్రీనివాసరావు, కందుల సుందర్ రావు, పీతల వెంకటరావు, అప్పికొండ సురేంద్ర, మహేష్ రెడ్డితో పాటు సచివాలయం సిబ్బంది శ్రీనివాసరావు, డానియల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య(కె 9) పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ

### అంతర్జాతీయ వేదికలపై విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఒలంపియాడ్స్ ఒక అద్భుతమైన అవకాశం.

### శ్రీ చైతన్య స్కూల్స్ ఏజిఎం.సురేష్.






కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 1 యువతరం న్యూస్: ఇండియన్ నేషనల్ ఒలంపియాడ్ టాలెంట్ సెర్చ్ పోటీ పరీక్షలలో కర్నూలు నగరంలోని శ్రీరామ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల(కె 9)విద్యార్థులు సత్తా చాటారని ఏజిఎమ్ సురేష్ బుధవారం పత్రికాముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ పరీక్షలలో తమ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 177 మంది విద్యార్థులు ప్రతిభ చాటారని అందులో మొదటి బహుమతిగా తొమ్మిదవ తరగతి చదువుతున్న సుమంత్ కుమార్ లెనోవా ట్యాబ్ గెలుపొందడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే రెండవ బహుమతిని ఒక్కరు, మూడవ బహుమతిని ముగ్గురు, నాలుగవ బహుమతిని ఇద్దరు ఐదవ బహుమతిని ముగ్గురు కైవసం చేసుకుని తమ శ్రీ చైతన్య పాఠశాల యొక్క సత్తా చాటారని పేర్కొన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ ఐ వెంకటేశ్వర్లు ప్రతిభ చూపిన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్ లు, మెరిట్ సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రమణయ్య, ప్రిన్సిపల్ అన్నపూర్ణమ్మ, అకాడమిక్ డీన్ లోకేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం  దేశంలోనే గొప్ప సంక్షేమ పథకం..





## మూడు నెలల పింఛన్ డబ్బులు ఒకేసారి ఇచ్చిన ఘనత చంద్రబాబు దే... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 01 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలం, సిద్దరాంపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్ల డబ్బులు పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు పూల నాగరాజు ,ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ,ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంపు చేసి, ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం దేశంలోనే గొప్ప సంక్షేమ పథకమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో పింఛన్లు ను రూ.4 వేల నుండి రూ.15 వేల వరకు పెంపు చేసి, పేదలకు ఆర్థికంగా భరోసా ఇచ్చి, ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు గారిదేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక నెల పింఛన్ అనివార్య కారణాలతో తీసుకోకుంటే పింఛన్ల డబ్బులు ఎగరగొట్టిన ఘనత జగన్ కు దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం లో ఒక నెల, 2 నెలలు తీసుకోకపోయిన ఒకేసారి 2 నెలలు, 3 నెలలు కలిపి పింఛన్ డబ్బులు ఇచ్చి, పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, పేదలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి,మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ ,సింగల్ విండో అధ్యక్షులు కేసన్న,ఎంపీపీ దాసరి సునీత ,జిల్లా టిడిపి నాయకులు జి.సి బాబు ,శ్రీరాంరెడ్డి ,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం చెక్కుల పంపిణీ  నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జై సూర్య





పాములపాడు ఏప్రిల్01 యువతరం న్యూస్ పాములపాడు:- మండల పరిధిలోని ఇస్కాల గ్రామ పొలిమేరలో జంబులా పరమేశ్వరి, సుంకులా పరమేశ్వరి, మారెమ్మతల్లి అమవార్ల గుడి ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేగిత్త జయసూర్య బుధవారం పాల్గొన్నారు అనంతరంనిరుపేద కుటుంబాలు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి పంపిణీ ఎమ్మెల్యే జయ సూర్య పంపిణీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిది అన్నారు

**లబ్ధిదారుల వివరాలు**

ఇస్కాల గ్రామానికి చెందిన (1) ఎర్వ శ్రీనివాస్ రెడ్డి 23,200/- (2) అల్య సరస్వతి 50,000/-(3)మంగిలి విజయకుమార్ 35,000/-4) మహాలక్ష్మి 35,000/- మరియు ఎర్ర గూడూరు గ్రామానికి చెందిన(5) రిషికేశ్ 7,07,389/- మద్దూరు గ్రామానికి చెందిన (6) సుదర్శన్ రావు 1,22,220/- చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో: రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, హరినాద్ రెడ్డి, ఎర్వ నాగలక్ష్మి రెడ్డి, మద్దూరు తిమ్మారెడ్డి, సొసైటీ చైర్మన్ రాయపాటి గోవిందు లాయర్ బతుకులయ్య కురవ లింగస్వామి, ఎ చిన్న వెంకటరెడ్డి, రమణరెడ్డి, ఎ చిన్నస్వామన్న, నూర్ అహ్మద్, గొల్ల శ్రీనివాస్ యాదవ్, కూటమి మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమరావతి రాజధానితో ప్రజల కలల సహకారానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు...

## రాజధాని అమరావతికి చట్టబద్ధతను వ్యతిరేకించి చరిత్ర హీనుడిగా మిగిలిపోవద్దు జగన్మోహన్ రెడ్డి..

## జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ...



బుక్కరాయసముద్రం ఏప్రిల్ 01 యువతరం న్యూస్ :- రాజధాని అమరావతిపై జగన్ వ్యాఖ్యల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ జగన్ తన దుష్ట, విధ్వంసకర ఆలోచనలకు విరుద్ధంగా రాజధాని అమరావతికి పార్లమెంటు ద్వారా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో జగన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని, దీంతో నిరాశానిస్పృహలకు లోనై రాజధానిపైన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపైనా అవాకులు చవాకులు, అసందర్భ వ్యాఖ్యలు చేసి జగన్‌రెడ్డి రాజకీయంగా మరింత దిగజారిపోయాడన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు అంటూ మూడుముక్కల ఆట ఆడి కాలయాపన చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వంచించిన సంగతి మర్చిపోయావా అంటూ ఎద్దేవా చేశారు. నీ పాలన హయాంలో కనీవిని ఎరుగని రీతిలో అమరావతి రైతులు పోరాటం చేసి అవమాన పడ్డ సంగతి ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు. అమరావతి రాజధానికి తాను వ్యతిరేకం కాదంటూ అమలు చేసిన కొద్ది గంటల్లోనే లోక్సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.అమరావతి రాజధాని బిల్లుపై వ్యతిరేకత చూపి నీ మోసపూరిత వైఖరిని బయట పెట్టడం చరిత్ర హీనమవుతుందని చెప్పుకొచ్చారు బండి ఆదినారాయణ.గతంలో రాష్ట్ర శాసన సభ సాక్షిగా కనీసం 33,000 ఎకరాల్లో అమరావతిలో రాజధానిని నిర్మించాలని సూచించిన జగన్‌రెడ్డి అనంతరం విశాఖపట్నంలోని విలువైన వేలాది ఎకరాల భూములను బినామీలపరం చేసి మూడు ముక్కలాటకు తెరతీసి కేవలం తన కుటుంబం కోసం విశాఖపట్నంలో రూ.500 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన జగన్ రెడ్డి ప్రస్తుతం శర వేగంగా జరుగున్న అమరావతి నిర్మాణ పనుల్లో లొసుగులు వెతకడం ఆయనలో పాతుకుపోయిన పచ్చకామెర్ల వ్యాధికి ప్రత్యక్ష తార్కాణమని బండి ఆది నారాయణ ఎద్దేవా చేశారు.రాజధాని అమరావతి చట్టబద్ధత దిశగా రాష్ట్ర శాసన సభ తీర్మానం చేసిన అనతి కాలంలోనే కేంద్రంలోని కూటమి ప్రభుత్వం ఈ దిశగా లోక్ సభలో బుధవారంనాడు బిల్లును ప్రవేశింపజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బిల్లును ఆమోదింపజేసినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, హోం మంత్రి శ్రీ అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీలకు కూడా జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీల విశృతస్థాయి సమావేశం కు హాజరైన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు...



బుక్కరాయసముద్రం ఏప్రిల్ 01 యువతరం న్యూస్ :- నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో సింగనమల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు మాట్లాడుతూ మొన్న 30వ తారీకు నా జరిగిన ఎస్సీల విస్తృత స్థాయి సమావేశము నకు సింగనమల నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసి విజయవంతం చేసినందుకు గ్రామ కార్యకర్తలకు మండల స్థాయి నాయకులకు నియోజకవర్గ స్థాయి జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటుఅదేవిధంగా సింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు గానీ దళితులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ అండగా ఉంటూ వారిని కాపాడుకొనేందుకు వారు అభివృద్ధి కొరకు పేద ప్రజలకు అందాల్సిన పథకాలు కానీ భూమి సమస్యలు గాని ఇలాంటి సమస్యలు ఎదురైనా గాని వారికి అండగా ఉంటూ వారిని కాపాడుకొనే బాధ్యత మా నాయకుడు నియోజకవర్గ ప్రజలకు వెన్నంటే ఉంటూ ఉంటారని అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే ఈ నియోజకవర్గానికి డాక్టర్ సాకే శైలజనాథ్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఆయన గెలుపు కోసం మేము ఒక సైనికుడిలా కష్టపడి పని ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సింగనమల నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కల్లూరు ప్రసాద్ మాట్లాడుతూ. పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ పేరుతో పి పి పి విధానాన్ని అమలు చేస్తూ ఇంతవరకు రాష్ట్రంలో ఒక్క ఆసుపత్రి నిర్మించిన పాపను పోలేదు ఒక డాక్టర్ను అపాయింట్ చేసిన పాపాన పోలేదు అదేవిధంగా విద్యార్థులకు గతంలో జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన పథకాలు ఫీజు రియంబర్స్మెంట్ జగనన్న విద్యా దీవన. వసతి దీవెన అమ్మ ఒడి ఇలా పలు పథకాలను పెట్టి విద్యను ప్రోత్సహించారు అయితే ఈనాటి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో అరాకొరగా కొద్దిమందికి 15000 అని చెప్పి 14000 అని మాత్రమే కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుతున్నదని కూటమి ప్రభుత్వంపై దుయ్యబట్టారు

**ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు మాట్లాడుతూ..**

దివంగనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో నలుమూలల పాదయాత్ర చేసి పేద ప్రజల కష్టాలను తెలుసుకొని అనారోగ్యంతో బాధపడుతూ ఎంతోమంది ప్రాణాలను కోల్పోయిన విషయం తెలుసుకొని ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది ప్రాణాలను కాపాడి దేవుడయ్యాడు ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకేస్తూ మరిన్ని జబ్బులను ఆరోగ్యశ్రీలో వర్తింపజేస్తూ పథకానికి మరింత పూర్తిని ఇచ్చారు ఈనాడు పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వము ఆరోగ్య శ్రీ పథకానికి బిల్లులు మంజూరు చేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి ఎంతో మందికి అందాల్సిన భాగ్యశ్రీ సేవలను ఈనాటి ప్రభుత్వము బిల్లులను మంజూరు చేయకుండా ఆపడం చాలా బాధాకరం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గ్రహించి పేదలు ఆరోగ్యవంతులుగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందనే విషయాన్ని గ్రహించి అదేవిధంగా సత్య కుమార్ కి కూడా ఒకటే తెలియజేస్తున్నాం బిల్లులను తొందరగా ఆసుపత్రులకు చెల్లించి నీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇదే తంతును కొనసాగిస్తే ప్రజల ఆరోగ్యానికి కాపాడుకోవడం కోసం పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మా నాయకుడు డాక్టర్ సాకే శైలజనాథ్ నాయకత్వంలో సిద్ధమవుతామని హెచ్చరించారు అదేవిధంగా ఈ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే డాక్టర్ సాకే శైలజనాథ్ ఎమ్మెల్యే కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయనను గెలిపించుకోవడానికి ఈ నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు వేచి చూస్తున్నాయని అదేవిధంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా వైస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవడానికి పార్టీ శ్రేణులు సమయం కోసం వేచి చూస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలోమంత్రి ఆంజనేయులు,సింగనమల నియోజకవర్గం సెల్ అధ్యక్షులు కల్లూరు ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి రవికుమార్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే రామాంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్, సూర్యనారాయణ, స్వామి ఎస్సీ సెల్ నాయకులు మల్లె పోగుల నాగేష్, వెంకటాపురం నాగేంద్ర, తదితరులు

# రేపల్లెలో తొలిసారిగా జైభీమ్ దీక్షలకు శ్రీకారం

## సమాజ చైతన్యానికి భీమ్ దీక్షలు దోహదం- దారం సాంబశివరావు.



రేపల్లె, ఏప్రిల్ 01, యువతరం న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో ఏప్రిల్ ఒకటి నుండి 14వ తేదీ అంబేద్కర్ జయంతి వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భీమ్ దీక్షలు సమాజ చైతన్యానికి దోహదపడతాయని బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దారం సాంబశివరావు తెలిపారు. మంగళవారం ఉదయం రేపల్లెలోని ఆదిఆంధ్ర నవబుద్ధిస్ట్ సొసైటీ కార్యాలయంలో తొలిసారిగా జైభీమ్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నవబుద్ధి సొసైటీ కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ, కర్రా ప్రతాప్‌లకు నీలి కండువాలు కప్పి దీక్షాపరులుగా నియమించారు. 14 రోజుల పాటు దీక్షలో పాల్గొనే వారు పంచశీలను కచ్చితంగా పాటించాలని సాంబశివరావు సూచించారు. దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ రేపల్లెలో తొలిసారిగా భీమ్ దీక్షలను ప్రారంభించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో యువతను చైతన్యవంతం చేసి మరింత మంది దీక్షల్లో పాల్గొనేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవబుద్ధిస్ట్ సొసైటీ ఉపాధ్యక్షులు నీలా జోజిబాబు, కోశాధికారి కర్రా బాబురావు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకూరి లక్ష్మణరావు, న్యాయవాదులు నల్లూరి వెంకటేశ్వరరావు, షేక్ జమీర్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ పాల్గొన్నవేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ





పాములపాడు ఏప్రిల్ 01 యువతరం న్యూస్ :-పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పాల్గొని, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ లు అందజేయడం జరిగింది. మరియు వారి యోగక్షేమాలు కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000/- పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000/- రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000/- రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ 1వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ ఒకటి గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, టేకూరి శ్రీనివాసులు, చిన్నస్వామి ఆచారి, వేమా రెడ్డి, రమేష్ రెడ్డి, గాండ్ల భూషణము, దార ప్రసన్న, హుస్సైనయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలోనే చర్చకు రండి.. జగన్‌కు సవాల్



జీలుగుమిల్లి ఏప్రిల్ 01 యువతరం న్యూస్ : లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఖండించారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న అమరావతి పై అనవసర విమర్శలు చేయడం సరికాదన్నారు.అమరావతి నిర్మాణంపై అవినీతి ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అనుమానాలు ఉంటే అసెంబ్లీలోనే చర్చించాలని, బయట వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఒకవైపు రాజధాని అవసరం లేదని చెప్పి, మరోవైపు మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం విరుద్ధమని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనితీరును ప్రశంసిస్తూ పంచాయతీరాజ్ రంగంలో దేశస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.అమరావతి అభివృద్ధి వేగం పెరుగుతుండటంతో కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారని, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు గుర్తిస్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ...

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవ బృందం...







బుక్కరాయసముద్రం ఏప్రిల్ 01 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామం నందు సాయిబాబా గుడి దగ్గర హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామివారి జన్మదిన పర్వదినాన భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి. అయ్యప్ప స్వామి వారి జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వామి వారి భజన మరియు మంగళహారతి కార్యక్రమము చంద్రగురు స్వామి మరియు శిశు బృంద ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు మజ్జిగ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ పవిత్ర కార్యక్రమానికి అందరు భక్తులను హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు బంగి రాంప్రసాద్, సాకే వీరాంజనేయులు, కాయల రామాంజనేయులు, సాకే సాయికుమార్, జాలిపల్లి ఎర్రినాగప్ప,జాలిపల్లి సురేంద్ర, మల్లెపూల అంజి, రాజు, అగ్రహారం అమర్నాథ్, ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న గ్రామ టిడిపి అధ్యక్షులు



బండి ఆత్మకూరు, ఏప్రిల్ 1, యువతరం న్యూస్:- మండలంలోని పెద్ద దేవులాపురం గ్రామంలో బుధవారం గ్రామ టిడిపి అధ్యక్షుడు మలిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పింఛన్లను క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటవ తేదీ పెన్షన్ పంపిణీ చేస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సేవలు చేరేలా కృషి జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం గ్రామ పంచాయతీ కి పెరిగిన ఆదాయం





మంత్రాలయం ప్రతినిధి ఏప్రిల్ 1 యువతరం న్యూస్: మంత్రాలయం మండల కేంద్రంలోని మంచాల మార్కెట్ కమిటీ దైనందిన మరియు వారంతపు కలెక్షన్ల కోసం బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర రెడ్డి పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ పారదర్శకంగా సాగింది.మార్కెట్ కమిటీకి వచ్చే ఆదాయ వనరులపై జరిగిన ఈ వేలంలో వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానంగా రెండు విభాగాల్లో వేలం ఖరారైంది. ప్రతిరోజూ జరిగే మార్కెట్ కలెక్షన్ల హక్కును రాంపోగు. సల్మాన్ దక్కించుకున్నారు. ఇందుకు గాను ఆయన ?2,70,000 కు పాట పాడారు. వారంలో కీలకమైన గురువారం రోజు జరిగే కలెక్షన్ల కోసం జరిగిన వేలంలో నరసయ్య అత్యధికంగా ?1,60,000 కు పాట పాడి హక్కులను పొందారు.ఈ సందర్భంగా సర్పంచ్ భీమయ్య మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించామని, దీని ద్వారా పంచాయతీకి మంచి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. వేలం దక్కించుకున్న వారు నిబంధనలకు లోబడి వసూళ్లు చేపట్టాలని పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పెండేకల్లులో చలివేంద్రం ఏర్పాటు....

టిడిపి నాయకులు బర్మా వీరేష్, సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ రంగన్న.....



తుగ్గలి ఏప్రిల్ 1( యువతరం న్యూస్): మండల పరిధిలోని పెండేకల్లులో బుధవారం చలివేంద్రాన్ని టిడిపి నాయకుడు బర్మా వీరేష్, సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ పెద్ద రంగన్న లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ వేసవి తీవ్రతను, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదలు, ప్రయాణికులు, కూలీలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. వేసవికాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ప్రజలను ఆయన కోరారు. గ్రామస్తులు ఈ చలివేంద్రాన్ని స్వాగతిస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.ద

## రాష్ట్ర వ్యాప్తంగా 5.5 లక్షల టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది

రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు.




అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 1 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో 2026 మార్చి 30న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో ఇట్కో ఇళ్ళ గృహప్రవేశాలు ఘనంగా ప్రారంభించారని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఆంధ్రప్రదేశ్ లో రన్నింగ్ లో ఉన్న సుమారు 2.61 రాష్ట్ర టీడ్కో ఇళ్లను 26 జూన్ నాటికి పూజ చేస్తామని ఆయన ఈ ప్రకటనలో తెలియపరిచారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం తో పాటు మౌలిక వసతులు కల్పిస్తూ 300 .365. 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఇళ్ళ నిర్మాణం జరిగిందని, త్వరలోనే మిగిలి ఉన్న టిడ్కో ఇళ్ళు 2026 జూన్ నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ మానవ హక్కుల మండలి చోడవరం , మాడుగుల ప్రాంతీయ మండలి సెక్రటరీ పండూరు పైడి నాయుడు బత్తుల తాతయ్య బాబు యొక్క కృషిని కొనియాడారు.

## నీళ్ల బంధ పివిటీజీ గ్రామాన్ని సందర్శించ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

4 కిలోమీటర్లు కొండెక్కిన కాల్నాటక ప్రయాణిండిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అల్లు సూర్యనారాయణ

జివిఎంసి వద్ద డోలి యాత్రకు స్పందించిన అధికారులు.



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 1 యువతరం న్యూస్: అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం అర్ల పంచాయితీ నీళ్లు బంద కొండ శిఖర గ్రామం లో 6 కుటుంబాలు పిశవి టి జి ఆదివాసి గిరిజనులు26 మంది జనాభా నివసిస్తున్నారు. వీరికి సత్య సాయి బాబా ట్రస్ట్ వారు. వాటర్ ట్యాంకు మరియు మీటర్లు పైప్ లైన్ ఏర్పాటు చేశారు. దీన్ని స్వయంగా గిరిజనుల శ్రమదానంతో నిర్మాణం చేసుకున్నారు. జివిఎంసి డో లీ ఆందోళన చేయగా ప్రముఖంగా పత్రికలో వచ్చి వార్తలకు రావడంతో. జిల్లా కలెక్టర్ ఆదేశి మేరకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎం రమేష్ బాబు నాలుగు కిలోమీటర్లు కొండెక్కి గ్రామాన్ని పరిశీలన చేసి. వాటర్ సోర్స్ కూడా పరిశీ చేశారు.10 చిన్నపిల్లలు ఉన్నారు. మీరు అంగన్వాడి సెంటర్ కు వెళ్లాలంటే 14 కిలోమీటర్లు వెళ్లాలి. అనారోగ్యం వస్తే డోలు కట్టుకొని 14 కిలోమీటర్లు వస్తుంది. కనీస సౌకర్యం లేవు. ఈ విషయం పది మార్లు సిపిఎం ఆందోళన చేయగా విద్యుత్ సౌకర్యం వచ్చింది.



గ్రామాల పరిస్థితి పై డిప్యూటీ ఎంచుకోవడం ఇంజనీర్ వారు అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారికి నివేదికను అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికిగేమ్మిల చిన్న. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావుగ్రామస్తులు పాల్గొన్నారు

## పదవీ కాలం ముగిసినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర!

బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి స్ఫూర్తితో ఎదురుపాడు సర్పంచ్ షేక్ నాజియా



కొత్తపల్లి ఏప్రిల్ 1 యువతరం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌ల పదవీ కాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో, ఎదురుపాడు గ్రామంలో గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధిపై చర్చ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఆయన అండదండలతో సర్పంచ్ షేక్ నాజియా (భర్త రహంతుల్లా) గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ఒక ఆదర్శవంతమైన పాలనను అందించారు.

**సమస్య ఏదైనా.. పరిష్కారం నాజియా మార్క్!**

తమ ఐదేళ్ల కాలంలో సర్పంచ్ నాజియా గారు రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకూ సంక్షేమాన్ని చేర్చారు. ప్రధానంగా ?విద్యుత్ వెలుగులు: ఎస్సీ కాలనీలో ఏళ్ల తరబడి పీడిస్తున్న లో-వోల్టేజ్ సమస్యను బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి గారి సహకారంతో శాశ్వతంగా పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు.

**జలసిరి:** గ్రామంలో భూగర్భ జలాలు తగ్గి నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు వెనుకాడకుండా రెండు బోర్లు వేయించి, చెంచుగూడెంలో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి 'జల' కష్టాలు తీర్చారు.

**మౌలిక వసతులు:** పాఠశాల రహదారి నిర్మాణం, బీసీ కాలనీ స్మశాన వాటికకు నీటి సౌకర్యం, జడ్డువారిపల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, స్మశాన వాటికకు దారి వంటి పనులు చేశారు

వైసీపీ యువ గర్జన బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో, సర్పంచ్ నాజియా గారు కరోనా వంటి విపత్కర సమయంలోనూ ధైర్యంగా నిలబడ్డారు. వైస్ ఎంపీపీ సింగారం రంగ గారి సహకారంతో ఇంటింటికీ సరుకులు పంపిణీ చేయడమే కాకుండా, ఆధార్ కార్డులు లేని పేదలకు ఆధార్ లు ఇప్పించి రేషన్ కార్డులు,పెన్షన్లు సంక్షేమ పథకాలు అందేలా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

**పదవి ముగిసినా.. సేవ కొనసాగుతుంది**

రేపటితో పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్ షేక్ నాజియా మరియు రహంతుల్లా మాట్లాడుతూ.. మా నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ప్రోత్సాహం వల్లే గ్రామాభివృద్ధి సాధ్యమైంది. పదవిలో ఉన్నా లేకపోయినా, ఆయన నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నిరంతరం ప్రజల వెంటే ఉంటాం, అని స్పష్టం చేశారు. ఏది ఏమైనా, పదవీ కాలం ముగిసే నాటికి ఎదురుపాడు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సర్పంచ్ నాజియాను,అందుకు వెన్నంటి నిలిచిన బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు. అనంతరం ఈ అవకాశాన్ని కల్పించిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముక్కెళ్ల గ్రామంలో రూ 47 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్.....





తుగ్గలి ఏప్రిల్ 1 (యువతరం న్యూస్): మండలం పరిధిలోనే ముక్కెళ్ల గ్రామంలో బుధవారం రూ 47 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత, టిడిపి నాయకుడు రామచంద్ర ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యకర్తలు బాణాసంచాలు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ, డ్రమ్స్ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికి, శాలువా గజమాలతో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, త్రాగునీరు, కాలువలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, అభివృద్ధి పనులు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు వై .ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, మండల ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, విఆర్ఓ రంగప్ప, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమన్, టిడిపి నాయకులు జొన్నగిరి మిద్దె వెంకటేష్ యాదవ్, పగిడిరాయి నక్కల దామోదర్, బత్తిన లోకనాథ్, ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడు, కొట్టాల వెంకట్రామ చౌదరి, డాక్టర్ చంద్ర, మారెళ్ళ రామయ్య, స్థానిక టిడిపి నాయకులు బొజ్జన్న, బాలు, మునెప్ప, చంద్ర, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం









పెద్దకడబూరు ఏప్రిల్ 1 (యువతరం న్యూస్) : మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్, రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోనూ మండల పరిధిలో ఉన్నటువంటి ఆయా గ్రామాలు బసలదొడ్డి, గంగులపాడు చిన్నకడబూరు, నౌలేకల్, గ్రామాలలో లబ్ధిదారులకు టిడిపి సీనియర్ నాయకులు బస్సుల దొడ్డి ఈరన్న మండల అధ్యక్షుడు మల్లికార్జున ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంజీ నరసన్న చేతుల మీదుగా బుధవారం పెన్షన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా 3000 ఉన్న పెన్షన్ను ఒకేసారి 4000 రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి అని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఎవరైతే అర్హులుగా ఉండి పింఛన్ రాలేదో వారు అప్లై చేసుకుని తమ అప్లికేషన్లు సచివాలయంలో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్లు టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతుంబలం గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభం

గ్రామ ప్రజలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత

టిడిపి మండల అధ్యక్షుడు బసుల దొడ్డి మల్లికార్జున





పెద్దకడబూరు ఏప్రిల్ 1 (యువతరం న్యూస్) : పెద్దకడబూరు మండలం చిన్నతుంబలం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు బసుల దొడ్డి మల్లికార్జున చేతుల మీదుగా బుధవారం లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. అనంతరం ఉపాధి హామీ పనులను మండల అధ్యక్షుడు, సొసైటీ ఛైర్మన్ నరసప్ప, టిడిపి నాయకులు నరసింహులు. ఉపాధి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూలీలు నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేసి, ప్రతిరోజూ హాజరు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. అవినీతికి ఆస్కారం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని పటిష్టం చేశాయని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, గ్రామ నాయకులు పాల్గొని కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెన్షన్ దారులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బియ్యం అక్రమ రవాణా బట్టబయలు






జీలుగుమిల్లి ఏప్రిల్ 01 యువతరం న్యూస్ : జీలుగుమిల్లి మండలంలోని కామయ్యపాలెం గ్రామంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టారు. ఎస్సై వి. క్రాంతికుమార్, వీఆర్వో కలిసి మినీ వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా 60 బస్తాల రేషన్ బియ్యం పట్టుబడింది. ప్రతి బస్తా 50 కిలోల బరువుతో ఉండగా, మొత్తం సుమారు 3,000 కిలోల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం విలువ సుమారు రూ.3.20 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణలో ఈ బియ్యాన్ని కోయిలగూడెం ప్రాంతంలోని కోళ్ల ఫామ్‌కు తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రభుత్వ సరఫరా బియ్యాన్ని అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అక్రమ రవాణాలో భాగస్వాములైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని ఎస్సై వి. క్రాంతికుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి సమాచారం అందించాలని సూచించారు.

## త్వరలో అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తాం....

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...




బుక్కరాయసముద్రం ఏప్రిల్ 01 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో త్వరలో ప్రారంభించే అన్నా క్యాంటీన్ ను అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు పూల నాగరాజు , ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ,ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు తో కలిసి సందర్శించడం జరిగింది. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ లో అసంపూర్తిగా ఏమైనా నిర్మాణ పనులు ఉన్నాయా అన్ని సదుపాయాల ఏర్పాటు జరిగిందా అని ఆరా తీయడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని మొదటి అన్నా క్యాంటీన్ ను త్వరలో ప్రారంభించనున్నాము. గత వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి, పేదల కడుపు ఆకలితో అలమటించే లాగా సైకో పాలన చేసింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి అన్నా క్యాంటిన్ లను పునఃప్రారంభించి, పేదలకు మూడు పూట్ల కడుపునిండా ఆహారం అందిస్తోంది. త్వరలోనే శింగనమల నియోజకవర్గం లో అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి కష్టాలను తీరుస్తాము-సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నాయకులు తెలిపారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్.**

**దొంగలించబడిన మొత్తం సొత్తు రికవరీ.**

**20 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి ఆభరణాలు రికవరి చేసిన ... కర్నూలు పోలీసులు.**

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 యువతరం న్యూస్: కర్నూలు డిఎస్పీ కార్యాలయం లో నిందితుల వివరాలను వెల్లడించిన ... కర్నూలు డిఎస్పీ. జరిగిన విషయం.. కర్నూల్ నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని అమీన్ అబ్బాస్ నగర్ కు చెందిన వెంకట సుబ్బయ్య పేపర్ మిల్ లో పని చేస్తూ రిటైర్ అయ్యారు. ఒక కార్యం నిమిత్తం 2026 మార్చి 27 న న కడప కి వెళ్ళాడు. 2026 మార్చి 29 అర్ధ రాత్రి సమయం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటి తాళాలు పగులకొట్టి ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించారు. ఇంటిలోని బీరువా తాళాలు పగులగొట్టి అందులోని సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి ఆభరణాలు దొంగలించుకోపోయారన్న ఫిర్యాదు పై కర్నూలు నాల్గవ




పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు పరిచారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్ గారి ఆధ్వర్యంలో కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహ, కర్నూలు త్రీ టౌన్ శేషయ్య, ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి, క్రైమ్ పార్టీ పోలీసులు మురళీధర్, సుబ్బారాయుడు, వాసు, సుంకన్న, చెంచన్న, శేఖర్ లు ప్రత్యేక బృందాలుగా ఏర్ప డ్డారు.

దర్యాప్తులో భాగంగా అందుబాటులో ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. దొంగతనానికి పాల్పడిన నిందితులు బాలాజీ నగర్ లో నివాసముండే ఇద్దరు మైనర్ లుగా గుర్తించారు. ఈ రోజు ఉదయం మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద వారిని అరెస్ట్ చ్లశారు. వారి నుండి దొంగతనం చేయబడిన మొత్తం సొత్తును రికవరీ చేసి వారిని జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పెట్టడమైనది. వీరు గతం లో కర్నూల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో గణేష్ నగర్ నందు ఆర్ టి సి డిఎం వారి ఇంట్లో కూడా దొంగతనానికి పాల్పడ్డారు.

**ప్రజలకు ముఖ్య గమనిక :**

ఎండాకాలం అని ఇంటికి తాళాలు వేసి ఆరుబయట /ఇంటి మీద పడుకొనే వారు, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మన అజాగ్రత్త దొంగలకు ఆదాయం వనరు అని, అప్రమత్తంగా ఉండాలని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వెల్దుర్తి మండల ఎంపీడీవో గా చంద్రశేఖర్ రెడ్డి








వెల్దుర్తి ఏప్రిల్ 1 యువతరం న్యూస్: వెల్దుర్తి మండలం నూతన ఎంపీడీవో గా చంద్రశేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో సుహాసినమ్మ పదవి విరమణ చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన వెల్దుర్తి లో మాజీ ఎంపీపీ, తెదేపా నాయకులు ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ తో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా వెల్దుర్తి లోని పలు వార్డులలో ఆయన పర్యటించారు. పలు వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్,వెల్దుర్తి మేజర్ పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి రక్షణ కిట్లు











**రోడ్డు భద్రత కు ఆధునిక పరికరాల పంపిణీ.**

**రోడ్డు ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు .**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 01 యువతరం న్యూస్ : కర్నూలు జిల్లాలో ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య పరిరక్షణతో పాటు , రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత ను బలోపేతం చేసే దిశగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గట్టి చర్యలు చేపట్టామని తెలిపారు.బుధవారం కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులకు రక్షణ కిట్లు, హైవే పెట్రోలింగ్ మొబైల్ పోలీసులకు ఆధునిక పరికరాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతతో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు చలువ అద్దాలు, వాటర్ బాటిల్స్, కూల్ వాటర్ క్యాన్స్, టోపీలు, గ్లూకోజ్-డి ప్యాకెట్లు అందజేశామన్నారు. కర్నూలు జిల్లాలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలన్నారు. వేసవిలో రోడ్ల పై గంటల తరబడి ఎండలో విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రజలు కూడా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. అదే విధంగా నేషనల్ హైవేలలో ఎక్కడైనా రాత్రి వేళలలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ట్రాఫిక్ అంతరాయం కాకుండా , వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు డైవర్షన్స్ చేసే విధంగా, సత్వరమే స్పందించే విధంగా రోడ్డు




భద్రతా చర్యలలో భాగంగా, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (మహబూబ్ నగర్) మరియు కెనరా బ్యాంక్ సహకారంతో హైవే పెట్రోలింగ్ మొబైల్ పోలీసులకు రెఫ్లెక్టివ్ (రేడియం) జాకెట్లు, ఇండికేటింగ్ కోన్స్, కంబళ్లు, సుత్తెలు, డ్రాగన్ లైట్లు, లైటింగ్ బాటన్స్ అందజేశామన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రాణ నష్టాన్ని తగ్గించడం మరియు ప్రయాణికుల భద్రతను పెంపొందించడం కోసం గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద సమయాలలో ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, టూ టౌన్ సీఐ నాగరాజరావు మరియు ట్రాఫిక్ ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ఎన్ఎచ్ఏఐ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూల్ లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సి ఎస్ ఆర్ స్కాలర్షిప్ చెక్కులు అందజేత

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 1 యువతరం న్యూస్: కర్నూల్ నగరంలోని స్థానిక కె.వి.ఆర్ కాలేజీ ఆంధ్ర కేసరి ప్రకాశం అసెంబ్లీ హాల్ నందు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ కాలేజీలలో చదివే అమ్మాయిలకు సి ఎస్ ఆర్ స్కాలర్షిప్ చెక్కులను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎదగాలంటే ఒక్క విద్య తోనే సాధ్యమన్నారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదవాలన్నారు. ఇలాంటి పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు. విద్యార్థినులు ఈ అమౌంట్ తో ల్యాప్ టాప్, స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యంతో సాంకేతిక పరిజ్ఞానంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. అనంతరం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ బిజినెస్ మార్కెటింగ్ ఇన్చార్జి నూరుల్లా మరియు ఆర్ ఐ ఓ లాలెప్ప మాట్లాడుతూ కర్నూల్ లో 160 మంది విద్యార్థులకు 12 లక్షల 74000 రూపాయలను జాయింట్ కలెక్టర్ అందించారు. రాష్ట్రంలో మొత్తం 2800 అమ్మాయిలకు 2.52 కోట్ల రూపాయలు అందించామన్నారు. 2026, 2027 వచ్చే విద్యా సంవత్సరానికి గాను 200 కోట్లు రూపాయలను ఇచ్చే విధంగా ప్రణాళికలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇది కూడా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా లాంచ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సిబ్బంది మరియు లెక్చరర్లు పాల్గొన్నారు.

# చేనేతలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కోడుమూరు ఏప్రిల్ 1 యువతరం న్యూస్ : చేనేతలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం నాడు ఏపీ ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభం అమలులో భాగంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పలువురు చేనేత కుటుంబాలను సందర్శిస్తూ చేనేతలకు చేనేత మగ్గాలకు 200 యూనిట్లు , పవర్లూమ్ మగ్గాలకు నెలకు 500 యూనిట్లు వరకు అందించే ఉచిత విద్యుత్ పథకం ప్రారంభిస్తూ మరియు నేతన్నల సంక్షేమానికి చేనేత వస్త్రాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని నేతన్నలకు ఎమ్మెల్యే వివరించాడు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశాడు.అనంతరం పలువురి చేనేతలు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి సమస్యలు విన్నవించగా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చాడు. అనంతరం గ్యాస్ సిలిండర్ లభ్యతపై పలువురు మహిళలను ఆరా తీశాడు. గ్యాస్ సిలిండర్ ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడితే నా దృష్టికి తీసుకొని రావాలని ఎమ్మెల్యే అన్నాడు. త్రాగునీటి సమస్యపై పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ కోడుమూరుకు జిడిపి నుంచి త్రాగునీటి పైప్ లైన్ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని , త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు కొంగనపాడు భాస్కర్ , కనికే శ్రీనివాసులు, సి బి మునిస్వామి ,జిడిపి చైర్మన్ మల్లికార్జున గౌడ్ , కోడుమూరు పట్టణం టిడిపి అధ్యక్షుడు గంగాధర్ నాయుడు , టిడిపి సీనియర్ నాయకులు గోపాల్ నాయుడు, ఎల్లప్ప నాయుడు పలువురి చేనేత నాయకులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె పురపాలక సంఘం పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో 5వ స్థానం




రేపల్లె, ఏప్రిల్ 01, యువతరం న్యూస్ : రేపల్లె పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్నుల వసూళ్లలో గణనీయమైన పురోగతిని సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం డిమాండ్ రూ.5.97 కోట్లు కాగా, అందులో రూ.5.18 కోట్లు విజయవంతంగా వసూలు చేశామని మునిసిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు పేర్కొన్నారు. ఈ వసూళ్ల ద్వారా రాష్ట్రంలోని మొత్తం 123 పురపాలక సంఘాలలో రేపల్లె పురపాలక సంఘం 5వ స్థానాన్ని సాధించడం విశేషం. ఈ విజయానికి పట్టణ ప్రజల సహకారం ముఖ్య కారణమని పురపాలక కమిషనర్ తెలిపారు. స్వచ్ఛందంగా పన్నులు చెల్లించి పురపాలక అభివృద్ధికి తోడ్పడిన పట్టణ ప్రజలకు రేపల్లె పురపాలక సంఘం తరఫున కమీషనర్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని ఆయన కోరారు.

# మిరప మొక్కకు టమాటాలు.. వంకాయలు.. ఎన్టీఆర్ జిల్లాలో వింత



మిరప మొక్కకు మిరప కాయలు మాత్రమే కాకుండా.. టమాటాలు, వంకాయలు కూడా కాస్తే ఎలా ఉంటుంది. మన పొరుగు రాష్ట్రమైన ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలో ఈ అద్భుతం జరిగింది. మిరప చెట్టుకు టమాటాలు, వంకాయలు కూడా కాస్తున్నాయి. ఇప్పుడు ఈ వింత మొక్క ఆంధ్రాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడుకు చెందిన రైతులు ముత్యాల రజిత రమేశ్ తన పొలంలో మిరప పంట సాగు చేస్తున్నాడు. అయితే రమేశ్ పొలంలోని ఓ మిరప మొక్కకు టమాటలు, వంకాయలు కూడా కాయడం చూసి ఆశ్చర్యపోయాడు. ఇది చూసిన పక్క పొలాల రైతులు కూడా అవాక్కయ్యారు. దీని గురించి మాట్లాడుకుంటూ ఉండటంతో ఆ నోటా ఈ నోటా ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల వారికి తెలిసింది. దీంతో అందరూ ఈ అరుదైన మొక్కలను చూసేందుకు జనాలు రమేశ్ పొలానికి తరలివస్తున్నారు. కొంతమంది అయితే ఈ మొక్క వీడియోను తీసి సోషల్‌మీడియాలో కూడా పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వింత మొక్కపై జగ్గయ్యపేట డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ స్పందించారు. ఒక్కే మొక్కకు మూడు రకాల కాయలు కాయడం వెనుక జన్యుపరమైన మార్పులే కారణం అయ్యి ఉంటుందని తెలిపారు. మిరప, టమాట, వంకాయ ఈ మూడు కూడా సొలనేసి అనే వృక్ష కుటుంబానికి చెందినవని.. అందువల్ల కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇలాంటి మార్పులు సంభవించే అవకాశం ఉంటుందని వివరించారు.

# భయపెడుతున్న బర్నౌట్!



కార్పొరేట్ ప్రపంచాన్ని బర్నౌట్ భయపెడుతున్నది. కార్యాలయాలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఇదీ ఒకటిగా మారింది. దాదాపు అన్ని రంగాల్లోని ఉద్యోగుల్లో.. ఒత్తిడి పెరిగిపోయి, ఓపిక నశించి అసహనంలో కూరుకుపోయి ఆవేశానికి గురవుతున్నారు. ముఖ్యంగా.. జెన్-జీ, మిలీనియల్స్‌లో బర్నౌట్ ఎక్కువగా కనిపిస్తున్నది. ఫలితంగా, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నది. మొన్నటి దాకా చిన్న సమస్యగా ఉన్న బర్నౌట్.. 2025లో రికార్డు స్థాయికి చేరుకుంది. ది ఇంటర్వ్యూ గైస్ ఇటీవల ఓ పరిశోధన మేరకు.. 2025లో ప్రపంచవ్యాప్తంగా 82 శాతం మంది ఉద్యోగులు బర్నౌట్ ప్రమాదంలో ఉన్నారని తేల్చింది. దీనివల్ల ఉద్యోగుల కష్టాలతో కార్పొరేట్ సంస్థలూ నష్టాల్లోకి జారిపోతున్నాయి. ఇక బర్నౌట్‌కు కారణాలు చూస్తే.. 52 శాతం మంది ఉద్యోగుల్లో పనిభారమే ప్రధాన సమస్యగా చెప్పుకొచ్చారు. 41 శాతం మంది తమకు సరైన మద్దతు లేకపోవడమని వాపోయారు. ఇక వయసును ప్రామాణికంగా చూసుకుంటే.. సగటు ఉద్యోగి 42 ఏళ్ల వయసులో తీవ్రమైన బర్నౌట్‌కు గురవుతున్నాడు. వీరితో పోలిస్తే.. యువతరం కెరీర్‌లో చాలా ముందుగానే దీర్ఘకాలిక అలసటను ఎదుర్కొంటున్నారని అధ్యయనం బయటపెట్టింది.




# 'సార్ మేడమ్' మూవీ రివ్యూ

**నటీనటులు: విజయ్ సేతుపతి- నిత్యా మీనన్- ఆర్కే శంకర్-చెంబన్ వినోద్ జోస్- దీపా శంకర్- యోగిబాబు- కాళి వెంకట్-శరవణన్ తదితరులు**

**సంగీతం: సంతోష్ నారాయణన్**

**ఛాయాగ్రహణం: సుకుమార్**

**నిర్మాతలు: సెంథిల్ త్యాగరాజన్-అర్జున్ త్యాగరాజన్**

**రచన-దర్శకత్వం: పాండిరాజ్**

విజయ్ సేతుపతి-నిత్యా మీనన్ క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కిన చిత్రం.. తలైవన్ తలైవి. తమిళంలో విజయం సాధించిన ఈ చిత్రం 'సార్ మేడమ్' పేరుతో ఈ రోజే తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

ఆకాష్ అలియాస్ ఆకాశం (విజయ్ సేతుపతి) పదో తరగతిలో ఫెయిలవడంతో చదువు మానేసి.. సొంతంగా నాన్ వెజ్ హోటల్ పెట్టి దాన్ని కుటుంబంతో కలిసి విజయవంతంగా నడుపుతుంటాడు. అతను డిగ్రీ చదివిన రాణి (నిత్యా మీనన్)ని పెళ్లి చూపులు చూసేందుకు వెళ్తాడు. అక్కడ ఆకాశం బాగా చదువుకున్నట్లు అబద్ధం చెప్పి రాణి కుటుంబాన్ని పెళ్లికి ఒప్పిస్తుంది ఆకాశం తల్లి. ఐతే రాణికి మాత్రం తన గురించి నిజం చెప్పి ఆమె మనసు గెలుచుకుంటాడు ఆకాశం. ఇద్దరూ ఒకరినొకరు ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న ఆకాశం-రాణి.. తర్వాత మాత్రం గొడవ పడతారు. అపార్థాలు పెరిగిపోయి విడాకులు తీసుకునే వరకు వెళ్లిపోతారు. ఇంతకీ వీరి మధ్య గొడవలకు కారణమేంటి.. అవి పరిష్కారం అయి ఇద్దరూ తిరిగి కలిశారా లేదా అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

పేరుకు తమిళ నటుడే అయినా బహు భాషల్లో మంచి ఆదరణ తెచ్చుకున్నాడు విజయ్ సేతుపతి. నిత్య మీనన్ సైతం తన లాగే మంచి పెర్ఫామర్ గా గుర్తింపు సంపాదించింది. కంటెంట్ తో సంబంధం లేకుండా వీరి నటన కోసం థియేటర్లకు వెళ్లే ప్రేక్షకులు ఉన్నారు. అలా విడి విడిగా అంత మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇద్దరు మేటి నటులు కలిసి సినిమా చేస్తే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంటుందనడంలో సందేహం లేదు. అనువాద చిత్రమైనప్పటికీ తెలుగు ప్రేక్షకులు కూడా 'సార్ మేడమ్' సినిమాను చూడాలనుకోవడానికి ఇంతకుమించి కారణం అక్కర్లేదు. ఐతే వైవిధ్యమైన పాత్రలు.. నటనకు పెట్టింది పేరైన ఈ ఇద్దరితో తమిళ దర్శకుడు పాండిరాజ్ ఒక సగటు ఫ్యామిలీ డ్రామా తీశాడు 'సార్ మేడమ్'లో. ఫ్యామిలీ డ్రామాలో అయినా కొత్తగా ఏమైనా చూపించాడా అంటే అదేమీ లేదు. సీరియళ్లలో చూసే భార్యాభర్తల అపార్థాలు.. అత్తా కోడళ్ల గొడవలు.. పంచాయితీల చుట్టూనే మొత్తం సినిమాను లాగించేశాడు. సేతుపతి-నిత్యా మీనన్ ఎప్పట్లాగే తమ పాత్రల్లో ఒదిగిపోయినా.. అక్కడక్కడా కొన్ని కామెడీ సీన్లు వర్కవుట్ అయినా.. తమిళ అతి డామినేట్ చేసేలా సాగే రొటీన్ ఫ్యామిలీ డ్రామా నిరాశకే గురి చేస్తుంది.ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న జంట మధ్య అపార్థాలు రావడం.. వాళ్లిద్దరూ విడిపోయే పరిస్థితి వచ్చి మళ్లీ కలవడం.. సింపుల్ గా 'సార్ మేడమ్' కథ ఇది. ఇలాంటి కథలు బోలెడన్ని చూశాం. జంట మధ్య విభేదాలను చూపించడానికి రకరకాల మార్గాలున్నాయి. ఐతే దర్శకుడు పాండిరాజ్ మాత్రం ఎక్కువ క్రియేటివిటీ వాడకుండా.. సగటు మధ్య తరగతి ఇళ్లలో ఏం జరుగుతుందో అది చూపించాలని అనుకున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంలో ఎక్కువగా భర్త తల్లి.. ఆడబిడ్డ.. భార్య తల్లి లాంటి వాళ్లు కారణమవుతుంటారు. వీరిలో ఒకరితో ఒకరికి పొసగకపోవడం.. ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పడం.. వెనుక ఉండి ఒకరు రెచ్చగొట్టడం.. లాంటి కారణాలు గొడవలకు దారి తీస్తాయి. ప్రతి ఇంట్లో ఉండే ఇలాంటి వ్యవహారాలను సినిమాల్లో కూడా చూపిస్తుంటారు కానీ.. అది ఒకటో రెండో సీన్ల వరకు అయితే ఓకే. కానీ సినిమా అంతా ఇవే వ్యవహారాలతో నడిపిస్తే? గొడవలు.. అలకలు.. అపార్థాలు.. ఇగోలు.. బుజ్జగింపులు.. పంచాయితీలు..

ఇలా సినిమా మొత్తం వీటి చుట్టూనే తిరిగితే? సేతుపతి-నిత్యా మీనన్ లాంటి జంటను పెట్టుకుని ఇదేం నస అనిపించకుండా ఉంటుందా? 'సార్ మేడమ్' సినిమా సరిగ్గా అదే ఫీలింగ్ కలిగిస్తుంది. సేతుపతి-నిత్యల మధ్య కెమిస్ట్రీ.. వారి మధ్య కొన్ని సరదా సన్నివేశాలు.. అక్కడక్కడా కొన్ని కామెడీ సీన్లు 'సార్ మేడమ్'లో కొంత మేర ఎంగేజ్ చేస్తాయి. కానీ వీటి నిడివి తక్కువ. విసుగు తెప్పించే ఫ్యామిలీ డ్రామాతోనే మిగతా సినిమా అంతా నిండిపోయింది. ప్రేక్షకులకు కొంచెం రిలీఫ్ ఇవ్వడానికైనా దర్శకుడు వేరే ఎపిసోడ్లు ఏమైనా పెట్టాల్సింది. కానీ హీరో హీరోయిన్ల మధ్య పరిచయం.. హోటల్లో పరోటాల చుట్టూ తిరిగే కొన్ని సీన్ల వరకు ఆసక్తికరంగా అనిపించే 'సార్ మేడమ్' తర్వాత.. సీరియల్ తరహాలో సాగే సిల్లీ గొడవల చుట్టూ తిరుగుతూ ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది. పూర్తిగా తమిళ నేటివిటీతో మరీ లౌడ్ గా సాగే .సీన్లు ఒక దశ దాటాక విసుగు పుట్టిస్తాయి. కామెడీ సైతం మరీ లౌడ్ గా ఉండి ఎంజాయ్ చేయలేని విధంగా తయారైంది. సినిమా ముగింపు సన్నివేశాలు ప్రేక్షకుల అంచనాకు తగ్గట్లే ఉంటాయి. అక్కడ కొంచెం ఎమోషన్ వర్కవుట్ అయింది. మొత్తంగా చూస్తే సేతుపతి-నిత్య నటన కోసం.. వాళ్లిద్దరి కెమిస్ట్రీ కోసం 'సార్ మేడమ్' చూడాలనుకుంటే ఓకే కానీ.. చాలా రొటీన్ గా సాగే ఈ ఫ్యామిలీ డ్రామా అందరికీ రుచించడం కష్టమే.

## నటీనటులు:

విజయ్ సేతుపతి నటనకు వంక పెట్టడానికి ఏముంటుంది? పాత్ర ఏదైనా సులువుగా ఒదిగిపోయే అతను.. ఆకాశం పాత్రలోనూ అలాగే మెప్పించాడు. ఎక్కడా సేతుపతి కనిపించనివ్వకుండా.. ఆకాశం అనే క్యారెక్టర్ మాత్రమే హైలైట్ అయ్యేలా పెర్ఫామ్ చేశాడు. సినిమాను డ్రైవ్ చేసేది తన పాత్రే. సగటు పల్లెటూరి మధ్య తరగతి వ్యక్తిగా తన ఆహార్యం.. నటన రెండూ బాగున్నాయి. నిత్యా మీనన్ కూడా రాణి పాత్రలో సహజంగా నటించి మెప్పించింది. ఒకప్పటితో పోలిస్తే తన లుక్ కొంచెం ఆడ్ గా అనిపించినా.. ఈ పాత్రకు అయితే సరిపోయింది. పతాక సన్నివేశాల్లో తన నటన బాగుంది. యోగిబాబుకు చాలా స్క్రీన్ టైం ఉన్నా.. కామెడీ పండలేదు. మలయాళ నటుడు చెంబన్ హీరోయిన్ తండ్రి పాత్రలో రాణించాడు. హీరోయిన్ అన్నగా ఆర్కే సురేష్ బాగా చేశాడు. హీరో తల్లి పాత్రలో దీపా శంకర్ చాలా సహజంగా నటించింది. కాళి వెంకట్.. శరవణన్.. మిగతా నటీనటులు ఓకే.

## సాంకేతిక వర్గం:

సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ తన మార్కు పక్కన పెట్టి.. ఈ కథకు తగ్గట్లు పాటలు-నేపథ్య సంగీతం అందించాడు. పాటలు వినసొంపుగా లేవు కానీ.. కథకు తగ్గట్లు సాగాయి. నేపథ్య సంగీతం బాగుంది. సుకుమార్ ఛాయాగ్రహణం ఓకే. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. ఒకప్పుడు 'పసంగ' సహా వైవిధ్యమైన కథలతో ఆకట్టుకున్న రైటర్ కమ్ డైరెక్టర్ పాండిరాజ్.. 'సార్ మేడమ్' కోసం మరీ రొటీన్ కథను ఎంచుకున్నాడు. సేతుపతి-నిత్య లాంటి జంటను పెట్టుకుని అతను ఇలాంటి కథను తీయాలనుకోవడం ఆశ్చర్యం. రచన- దర్శకత్వ పరంగా అంత మెరుపులేమీ కనిపించవు.

**చివరగా: సార్ మేడమ్.. రొటీన్ ఫ్యామిలీ డ్రామా**

**రేటింగ్- 2.25/5**




# చీర కట్టులో ప్రియాంక అందం చూశారా?

ఆంధ్రప్రదేశ్ అనంతపురం అమ్మాయి అయిన ప్రియాంక జవాల్కర్ తెలుగులో 'టాక్సీవాలా' సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుంది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఆ సినిమా పాజిటివ్ టాక్ ను దక్కించుకుంది. కమర్షియల్‌గా సినిమా పెద్దగా చేయక పోయినా విజయ్ దేవరకొండ, ప్రియాంక జవాల్కర్‌కి మంచి పేరును తెచ్చి పెట్టాయి అనడంలో సందేహం లేదు. ప్రియాంక పక్కన జవాల్కర్ అని ఉండటంతో చాలా మంది ఈ అమ్మడు ముంబై ముద్దుగుమ్మ లేదా నార్త్ ఇండియా నుంచి దిగుమతి అయిన ముద్దుగుమ్మ అని అనుకుంటున్నారు. తెలుగు అమ్మాయి అనే విషయం కాస్త ఆలస్యంగా చాలా మందికి తెలిసింది. ప్రియాంక జవాల్కర్ తెలుగు అమ్మాయి అయినా లక్కీగా పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. ఈ ఏడాది మ్యాడ్ స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ప్రియాంక జవాల్కర్ మరిన్ని సినిమాలు చేయడం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. సినిమాల్లో పెద్దగా ఆఫర్లు రానప్పటికీ సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. తెలుగు అమ్మాయి అయినప్పటికీ ముంబై ముద్దుగుమ్మలకు ఏమాత్రం తక్కువ కాకుండా అందాల ఆరబోత చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ప్రియాంక జవాల్కర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటో షూట్స్‌ను షేర్ చేయడం ద్వారా తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతుంది. అందులో భాగంగానే తాజాగా ఈ అమ్మడు చీర కట్టు అందాలను ప్రియాకం ఈసారి షేర్ చేసింది.సాధారణంగానే చీర కట్టులో ప్రియాంక చాలా అందంగా ఉంటుంది. ఈ ఫోటోల్లో సైడ్ యాంగిల్ ద్వారా నడుము అందం చూపించడం ద్వారా మరింత అందంగా ప్రియాంక జవాల్కర్ కనిపిస్తుంది అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ అభిమానులు, నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. చీర కట్టులో నడుము అందం చూపిస్తూ ప్రియాంక షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందాల ముద్దుగుమ్మకు తెలుగు అమ్మాయి అనే సాకు చెప్పి ఆఫర్లు ఇవ్వడం లేదు అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి ఫోటోలు చూసిన తర్వాత అయినా ఈమెకు ఆఫర్లు ఇస్తే బాగుంటుంది కదా అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.సన్నని నడుము అందం చూపిస్తూ హొయలు పోతున్న ప్రియాంక జవాల్కర్ తెలుగులో మాత్రమే కాకుండా ఇతర భాషల్లోనూ ప్రయత్నాలు చేయాలని తద్వారా మంచి ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను సినీ వర్గాల వారు, ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు తెలుగులో తప్ప ఇతర భాషల నుంచి ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. అక్కడ ప్రయత్నాలు చేస్తే తప్పకుండా సాధిస్తుందేమో అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ప్రియాంక జవాల్కర్ అందమైన రూపం ఇప్పుడు కాకున్నా ఇంకొన్నాళ్లకు అయినా ఆఫర్లు తెచ్చి పెడుతుందని కొందరు అంటున్నారు.ఈమె చేసిన తిమ్మరుసు, ఎస్ఆర్ కళ్యాణ మండపం సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నప్పటికీ ఈమెకు లక్ కలిసి రాలేదు. చిన్న పాత్రల్లో, చిన్న సినిమాల్లోనూ ఈమె నటించి తన ప్రతిభను చూపించే ప్రయత్నాలు చేస్తుంది. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఏదో ఒకటి కన్ఫర్మ్ అయ్యి సెట్స్ పైకి వెళ్లే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.




# రజినీ 'కూలీ' ట్రైలర్.. మాస్, సస్పెన్స్ తో వేరే లెవెల్!




గత ఏడాది వేట్టయాన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రజినీ.. కూలీ మూవీతో ఇప్పుడు రానున్నారు. యంగ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామాలో రజినీకాంత్ దేవా రోల్ లో కనిపించనున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో సాగే కథతో తెరకెక్కుతున్న ఆ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఆగస్టు 14వ తేదీ వరల్డ్ వైడ్ గా పెద్ద ఎత్తున విడుదల చేయనున్నారు.సినిమాలో అగ్రతారలంతా సందడి చేయనున్నారు. రజినీతో పాటు అన్ని ఇండస్ట్రీస్ కు చెందిన ప్రముఖ నటులు కనిపించనున్నారు. టాలీవుడ్ కింగ్ నాగార్జున నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో నటిస్తున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో చిందులేయనున్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ కూడా ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు.శ్రుతి హాసన్, ఉపేంద్ర, కిషోర్ కుమార్, రెబా మోనికా జాన్, సత్యరాజ్, సాబిన్ సాహిర్, మహేంద్రన్, మోనిషా బ్లెస్సీ వంటి పలువురు నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న కూలీ మూవీ.. సెన్సార్ బోర్డు అధికారుల నుంచి సర్టిఫికెట్ అందుకుంది.ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా పక్కాగా హిట్ అవుతుందని అంతా ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో ఇప్పుడు మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రైలర్ దూసుకుపోతూ.. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తోంది.ఒకడు పుట్టగా.. ఎవడి చేతిలో చావాలనేది తలపై రాసి పెట్టి ఉంటది అంటూ నాగార్జున వాయిస్ ఓవర్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత శ్రుతి హాసన్, నాగార్జున, సాబిన్ సాహిర్, సత్యరాజ్ ను మేకర్స్ పరిచయం చేశారు. అప్పుడు తన మార్క్ నవ్వుతో రజినీ పవర్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత క్రేజీ డైలాగ్స్ తో అదరగొట్టారు సూపర్ స్టార్.అయితే ట్రైలర్ ఇప్పుడు ఓ రేంజ్ లో ఉన్న అంచనాలను ఆకాశాన్ని తాకేలా చేసింది. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ మార్క్ క్లియర్ గా కనిపించింది. తనదైన శైలిలో ఆయన.. మాస్ గా కూలీ ప్రపంచాన్ని ఆవిష్కరించినట్లు ఉన్నారు. ప్రతి ఒక పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారని క్లియర్ గా కనిపిస్తుంది. రజినీని వేరే లెవెల్ లో చూపించనున్నట్లు అర్థమవుతోంది.యాక్షన్, సస్పెన్స్ తో ట్రైలర్ తో ఆద్యంతం ఆసక్తి క్రియేట్ చేశారు. రజినీ మాస్ షాట్స్ అదిరిపోయాయి. అనిరుధ్ రవిచందర్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఎప్పటిలానే గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ట్రైలర్ కు బిగ్ అసెట్ గా మారింది. ఇప్పుడు ట్రైలర్ ట్రెండింగ్ లోకి వచ్చేసింది. హిట్ బొమ్మ కూలీ అని ఫిక్స్ చేసింది! మరి మీరు ట్రైలర్ ను చూశారా?

# గోట్ లైఫ్ కోసం ఎన్నో త్యాగాలు.. కానీ అవార్డ్ ఏది?




కేంద్ర ప్రభుత్వం రీసెంట్ గా 2023 ఏడాదికి గాను జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఉత్తమ నటుడి అవార్డును బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్, విక్రాంత్ మెస్సీ పంచుకున్నారు. జవాన్ మూవీకి గాను షారుక్.. 12%ష్ట్ర% ఫెయిల్ చిత్రానికి గాను విక్రాంత్ మెస్సీలు ఉత్తమ నటుడి పురస్కారానికి ఎంపికయ్యారు.దీంతో షారుక్ ఖాన్, విక్రాంత్ మెస్సీలకు నెట్టింట విషెస్ వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో మాలీవుడ్ మూవీ లవర్స్ ముఖ్యంగా అక్కడి స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అభిమానుల్లో చాలా మంది సోషల్ మీడియాలో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అవార్డుల ఎంపికలో జ్యూరీ సభ్యులు పక్షపాతంతో వ్యవహరించారని ఆరోపిస్తున్నారు.అదే ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. 2024లో పృథ్వీరాజ్ సుకుమారన్ లీడ్ రోల్ లో నటించిన ది గోట్ లైఫ్ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఆ మూవీ కోసం పృథ్వీరాజ్ బాగా కష్టపడ్డారని చెప్పాలి. తన హెల్త్ కూడా పట్టించుకోకుండా సినిమాలో నటించారు. తన యాక్టింగ్ తో అదరగొట్టారు. సినీ ప్రియులను తెగ మెప్పించారు.కానీ అంతలా సినిమా కోసం డెడికేషన్ గా వర్క్ చేసిన పృథ్వీరాజ్ కు అవార్డు ఇవ్వకపోవడం పట్ల ఆయన అభిమానులు పెదవి విరుస్తున్నారు. జ్యూరీ ఆయనపై చిన్నచూపు చూసిందని అంటున్నారు. తక్కువ అర్హత కలిగిన వారికి, సాధారణ ప్రదర్శనల ఇచ్చిన వారికి కూడా అవార్డులు ఇచ్చారని.. కానీ తమ అభిమాన నటుడికి మాత్రం పురస్కారం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు.అయితే ది గోట్ లైఫ్ మూవీని 2024 అవార్డులకు పరిశీలిస్తారేమోనని కొందరు నెటిజన్లు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. వచ్చే ఏడాది ఫలితాల కోసం వేచి ఉండమని అభిమానులను చెబుతున్నారు. వివిధ అవార్డులు గెలుచుకునే అవకాశం ఉందని అంటున్నారు. అయితే అభిమానులు మాత్రం గోట్ లైఫ్ కు సెన్సార్ 2023లో జరిగిందని అంటున్నారు.సెన్సార్ ఎప్పుడు జరిగితే ఆ ఏడాది సినిమాగానే అవార్డుల నిర్వాహకులు పరిగణిస్తారన్న విషయం తెలిసిందే. మొత్తానికి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫ్యాన్స్ పెడుతున్న పోస్టులతో ఇప్పుడు ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. షారుఖ్ ఖాన్, విక్రాంత్ మెస్సే నటనను ప్రశంసిస్తుండగా, మరికొందరు జ్యూరీకి ప్రాంతీయ సినిమాలపై అవగాహన లేదని ఆరోపిస్తున్నారు. మొత్తానికి ఇప్పుడు ఆ విషయం హాట్ టాపిక్ గా మారింది.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.